ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.12.2024 సమయం 19.05గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రజల జీవితంలో విడదీయలేని భాగమైన ఆయుర్వేదంపై మరింత పరిశోధన జరగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
2. మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బిజెపి సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ రేపు ముంబైలోని ఆజాద్ మైదానంలో జరిగే కార్యక్రమంలో పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు.
3. పంజాబ్ అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయం ప్రవేశ ద్వారం వద్ద పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్ బీర్ సింగ్ బాదల్ పై జరిగిన దాడిపై ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ తో సహా అన్ని పార్టీల నాయకులు ఖండించారు.
4. గత ఐదేళ్లలో దేశంలో వామపక్ష తీవ్రవాద ముప్పు నుంచి 60 జిల్లాలు విముక్తి పొందాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

**PREZ MURMU - AYURVEDA TREATMENT**

ప్రజల జీవితంలో విడదీయలేని భాగమైన ఆయుర్వేదంపై మరింత పరిశోధన జరగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. దీర్ఘకాలిక వ్యాధులను ఆయుర్వేదం మాత్రమే నివారించగలదని దేశంలోని అత్యధిక మంది ప్రజలు నమ్ముతున్నారని రాష్ట్రపతి అన్నారు. పూరీలోని గోపబంధు ఆయుర్వేద మహావిద్యాలయ 75వ వ్యవస్థాపక దినోత్సవం లో రాష్ట్రపతి మాట్లాడుతూ, ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడానికి ప్రభుత్వం ఆయుర్వేద , యోగాను ప్రాచుర్యంలోకి తీసుకువస్తుందని అన్నారు. అంతకుముందు , పూరీ లోని బ్లూ ఫ్లాగ్ బీచ్ జరిగిన నావికాదళ ఉత్సవంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. అలాగే 12వ శతాబ్దపు శ్రీ జగన్నాథ స్వామి ఆలయాన్ని కూడా రాష్ట్రపతి సందర్శించారు. ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్

మాజీ ఇతర నాయకులతో కలిసి రాష్ట్రపతి, భగవాన్ జగన్నాథ్ భగవాన్ బలభద్ర లకు పూజలు నిర్వహించారు.

**NSD**

**NEW MAHA CM - DEVENDRA FADNAVIS**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర తీస్తూ పార్టీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ నూతన ముఖ్యమంత్రిగా ఎంపిక చేశారు. రేపు ముంబైలోని ఆజాద్ మైదానంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ పదవి ప్రమాణ స్వీకారం చేస్తారు. ఫడ్నవీస్ మహారాష్ట్ర 21వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ తో సహా కేంద్ర మంత్రులు , ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, మహాయుతి నాయకులు ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. దేవేంద్ర ఫడ్నవిస్ తో పాటు మంత్రులు కూడా ఈ సందర్భంగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు. అంతకుముందు దేవేంద్ర ఫడ్నవిస్ బిజెపి శాసనసభ పక్ష నేతగా ఎన్నికయ్యారు. బిజెపి శాసనసభ పక్ష నాయకుని ఎంపిక కోసం పార్టీ కోర్ కమిటీ ము ఖ్యమంత్రి ఎంపిక కోసం పరిశీలకులుగా వచ్చిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపా ల సమక్షంలో సమావేశం అయ్యింది. కాగా బిజెపి శాసనసభ పక్ష నేతగా ఫడ్నవిస్ పేరును ఎమ్మెల్యే చంద్రకాంత్ పాటిల్ మరో ఎమ్మెల్యే సుధీర్ ముంగంటివార్ ప్రతిపాదించగా కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు ఆమోదాన్ని తెలిపారు. 1970 జులై 22వ తేదీన నాగపూర్ లో జన్మించిన దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారిగా 2014లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు . తర్వాత 2019లో మరోసారి ముఖ్యమంత్రి బాధ్యతలను బాధ్యతలు చేపట్టాక , ఎన్సీపీ నేత అజిత్ పవార్ తన మద్దతును ఉపసంహరించుకోవడంతో బాధ్యతలు చేపట్టిన ఐదు రోజులకే రాజీనామా చేశారు.

**NSD**

**PUNJAB-SUKHBIR BADAL-REACTIONS**

అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయం ప్రవేశ ద్వారం వద్ద ఈరోజు పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్ బీర్ సింగ్ బాదల్ పై జరిగిన హత్యాయత్నంపై ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తో సహా వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఖండించారు. పంజాబ్ రాష్ట్రానికి పంజాబ్ ప్రజలకు అప్రతిష్టను పాలు చేసే విధంగా జరిగిన కుట్రను పోలీసులు భగ్నం చేశారని ముఖ్యమంత్రి భగవత్ సింగ్ మాన్ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చే శారు. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు నిర్వహించి వీలైనంత త్వరగా నివేదికను ఇవ్వాలని ముఖ్యమంత్రి పోలీసులను ఆదేశించారు. ఈ దాడిని ఖండించిన బిజెపి సీనియర్ నాయకుడు మనోరంజన్ కాలియా మాట్లాడుతూ... హోం మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఈ ఘటనకు బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి వెనుక గల కుట్రను బహిర్గతం చేసేందుకు న్యాయ విచారణ జరిపించాలని శిరోమణి ఆకాలిదల్ నాయకుడు డాక్టర్ దలజిత్ సింగ్ ఛీమా డిమాండ్ చేశారు. విధానసభలో ప్రతిపక్ష నేత కాంగ్రెస్ నాయకుడు పార్తప్ సింగ్ బాజ్వా ఈ దాడిని ఖండిస్తూ ఇది ఒక దురదృష్టకరమైన ఘటనగా పేర్కొన్నారు.

**NSD**

**GOVT-FARMERS**

రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రైతులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ చౌదరి అన్నారు. పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడు తూ మంత్రి... రైతులే ఈ దేశానికి వెన్నెముక అని, వారి బాధ లను ప్రభుత్వం తమ బాధగా భావిస్తుందని, రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మార్గాలను అన్వేషిస్తుందని మంత్రి భగీరథ చౌదరి అన్నారు.

NSD

**BJP-RAHUL GANDHI**

హింసకాండ ప్రభావిత ఉత్తర్ ప్రదేశ్ లోని సంబల్ జిల్లాను కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ సందర్శించడానికి ప్రయత్నించడాన్ని బిజెపి విమర్శించింది. బిజెపి అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ.. . కాంగ్రెస్ పార్టీ నామమాత్ర

చర్యలకు పూనుకుందని అంటూ , ఒక సంభల్ పై ఏ కాంగ్రెస్ నాయకుడు స్పందించక పోగా రాహుల్ గాంధీ మాత్రం ఇండి కూటమిని సమైక్యంగా ఉంచలేక, మీడియాను మీడియా దృష్టిని మళ్లించేంధుకు రాహుల్ గాంధీ ఈ పర్యటనకు పూనుకున్నారని అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షాల మధ్య ఐక్యతను సాధించలేకపోవడం వల్లే రాహుల్ గాంధీ సంభల్ సమస్యాత్మక ప్రాంతాన్ని సందర్శించడానికి యత్నిస్తున్నారని త్రివేది ఆరోపించారు.

**NSD**

**CBI-SEARCHES**

117 కోట్ల సైబర్ మోసాల కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు బృందం సిబిఐ ఈరోజు ఢిల్లీలోని 10 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. భారతదేశంలోని ప్రజలను లక్ష్యంగా చేసుకొని వెబ్సైట్లు, వాట్సాప్ లో టెలిగ్రామ్ వంటి డిజిటల్ ప్లాట్ ఫార్మ్ ల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారని సిబిఐ తెలిపింది. పార్ట్ టైం ఉద్యోగాలు , పెట్టుబడులపై ఎక్కువ లాభాలు వంటి ఆశలను చూపి వీరు మోసాలకు పాల్పడుతున్నారని సిబిఐ తెలిపింది. ఈ సోదాల సందర్భంగా కీలకమైన సాక్ష్యాలైన ఎలక్ట్రానిక్ డివైసెస్, ఆర్థిక లావాదేవీల రికార్డులను సోదాలు జరిగిన ప్రాంతం నుంచి సిబిఐ అధికారులు స్వాధీన పరచుకున్నారు. సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఇతర ముఠా సభ్యులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని సిబిఐ తెలిపింది.

**NSD**

**GSEC:**

భారతదేశ సాంకేతిక రంగానికి ఒక మైలురాయి అభివృద్ధిలో భాగంగా, హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ GSEC ని నెలకొల్పనున్నట్లు Google LLC ప్రకటించింది. ఈ అత్యాధునిక సదుపాయం టోక్యో వెలుపల ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మొదటిది గా కాగా , ప్రపంచవ్యాప్తంగా ఐదవది గా ఉంది . GSEC సైబర్ భద్రతకు గ్లోబల్ హబ్‌గా మారనుంది , అధునాతన పరిశోధన , కృత్రిమ మేధాతో భద్రతా పరిష్కారాలు , వినూత్న ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తులపై దృష్టి సారిస్తుంది. వేలాది మంది ప్రత్యక్షం గా, పరోక్షం గా ఉపాధి అవకాశాలు

పొందుతారు. ఈ ఏడాది ఆగస్టులో గూగుల్ గ్లోబల్ ప్రధాన కార్యాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బలమైన హామీ కారణంగా ఈ కేంద్రం తెలంగాణలోని హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తారు.

**PN**

## RS-NAXAL

గత ఐదేళ్లలో దేశంలో వామపక్ష తీవ్రవాద ముప్పు నుంచి 60 జిల్లాలు విముక్తి పొందాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈరోజు రాజ్యసభలో హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ మాట్లాడుతూ... వామపక్ష తీవ్రవాదాన్ని పరిష్కరించడానికి జాతీయ విధానం , కార్యాచరణ ప్రణాళికను దృఢంగా అమలు చేయడంతో , తీవ్రవాద హింస తగ్గిందని ఇతర ప్రాంతాలకు విస్తరించడం ఆగిందని, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. 2010తో పోల్చితే వామపక్ష తీవ్రవాద సంబంధిత హింసాత్మక సంఘటనల సంఖ్య 73 శాతం తగ్గిందని మంత్రి తెలిపారు. 2023 సంవత్సరంలో వామపక్ష తీవ్రవాదం వల్ల సంభవించిన మరణల సంఖ్య 138 కి తగ్గిందని, అలాగే దీని ప్రభావం 2024లో 38 జిల్లాలకే పరిమితమైందన్నారు. వామపక్ష అతివాద ప్రభావిత రాష్ట్రాల్లో సామర్థ్య నిర్మాణ పెంపుకు 4 వేల 350 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు డాక్టర్ నిత్యానంద రాయ్ పేర్కొన్నారు.

**NSD**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

పెద్దపల్లిలో జరుగుతున్న యువ వికాస కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రూప్- 4లో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 1024 కోట్లకు రూపాయలతో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించారు. 585 కోట్ల 90 లక్షలతో రోడ్లు, భవనాల శాఖ ద్వారా పెద్దపల్లి జిల్లాలో 16 అభివృద్ధి పనులకు శంకుస్థాపన , 76 కోట్ల 29 లక్షలతో పంచాయతీ రాజ్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన తో సహా ఇతర ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి.

**పిటిసి, పెద్దపల్లి**